882) సామంతం / వసంతం

ప॥ కలశాపురము కాడ కందువసేసుకొని । అలరుచున్నవాడు హనుమంతరాయడు ॥

చ॥ సహజాన నొకజంగ చాచి సముద్రము దాటి । మహిమ మీరగ హనుమంతరాయడు ।
ఇహమున రాము బంటై యిప్పుడు నున్నవాడు । అహరహము నుదొడ్డ హనుమంతరాయడు ॥

చ॥ నిండు నిధానపు లంక నిమిషాన నీరుసేసె । మండిత మూరితి హనుమంతరాయడు ।
దండితో మగిడి వచ్చి తగ సీత శిరోమణి । అండ రఘుపతి కిచ్చె హనుమంతరాయడు ॥

చ॥ వదలని ప్రతాపాన వాయుదేవు సుతుడై । మదియించి నాడు హనుమంతరాయడు ।
చెదరక యేప్రొద్దు శ్రీవేంకటేశు వాకిట । అదివో కాచుకున్నాడు హనుమంతరాయడు ॥